# రాక్షసుడు

తమిరిశ జానకి

"నిద్ర రావట్లేదు. కథ చెప్పమ్మా."

"ఇంకో రోజు చెప్తాన్లేమ్మా! పడుక్కో. మంచిదానివి కదూ!"

"ఊఁ ఇప్పుడే చెప్పు." ఏడేళ్ళ రమ గునిసింది.

దానికి రవి కూడా వంత పాడాడు. "చెప్పమ్మా. కథ వింటూ నిద్రపోతాం."

"ఏం కథ చెప్పనూ? కాకి, నక్కబావా కథ చెప్పనా?"

"ఆ. చెప్పు చెప్పు" ఉత్సాహంగా తల్లి మొహంలోకి చూసింది రమ.

"వొద్దమ్మా ఎప్పుడూ అలాంటి కథ లేనా? ఏవైనా రాక్షసుల కథ చెప్పు" అడిగాడు రవి. వాడికి తొమ్మిదేళ్ళు. ఈ మధ్య స్నేహితుల దగ్గిర రాక్షసుల కథలు, డిష్యుం డిష్యుం కథలు వింటున్నాడు వాడు. ఆ కథలు ఎంతో నచ్చుతున్నాయి వాడికి. అటువంటి కథలు వినేటప్పుడు వాడిలో తెలియని ఆవేశం వచ్చి కళ్ళు పెద్దవి చేస్తాడు. ఆ రాక్షసుల్ని, దొంగల్ని తనే పిండిపిండి చేసెయ్యగలడన్నట్టు పోజుకూడా పెట్టేస్తాడు. పెద్దయ్యాక దొంగల్ని, రౌడీల్ని పట్టుకుని డిష్యుం డిష్యుంతో ఓడించి పారెయ్యాలన్న కోరి కుంది వాడిలో.

"రాక్షసుడి కథ కావాలా నీకు?" అడిగింది అరుంధతి.

"ఔనమ్మా! చెప్పు" రవి తల్లి చేతికున్న గాజులు టింగుమనిపిస్తూ అడిగాడు.

"సరే! అయితే, వింటూ, నిద్రపోవాలి. తెల్సిందా?"

తెల్సిందన్నట్టుగా బుద్ధిగా తలలూపారు పిల్లలిద్దరూ.

"మరేమో ఒక పెద్ద అడవి వుందిట. ఆ అడవికి అవతల ఒక పెద్ద కొండ ఉందిట. ఆ కొండ గుహలో ఒక రాక్షసుడుండేవాడుట."

తల్లికి దగ్గరగా జరిగి, తల్లి కొంగు రెండు చేతుల్తోనూ గట్టిగా పట్టుకుంది రమ.

"ఆ రాక్షసుడు కొండకి దగ్గర్లో వున్న ఒక ఊరిమీద పడి, రోజుకో మనిషిని ఎత్తుకొచ్చి చంపి తినేస్తుండేవాడుట. ఒకరోజు వాడికో వింత కోరిక కలిగింది. మనుషులు తినే తిండి అప్పుడప్పుడు తింటే బావుండుననిపించింది కానీ వాడికి ఎవరొండి పెడతారు? అందుకని వాడేం చేశాడంటే నా అన్నవాళ్ళు లేకుండా ఒంటరిగా బతుకుతున్న ఒకమ్మాయి ఇంటికి వెళ్ళాడు అర్ధరాత్రి. ఆ అమ్మాయి కెవ్వుమంది వాడిని చూసి. నోరెత్తావంటే చంపేస్తాను. నేను చెప్పినట్టు చెయ్యి. నీ ఇంట్లోవున్న బియ్యం, పప్పులు, పచ్చళ్ళు తిండి సరకులన్నీ ఏవేం వున్నాయో అన్నీ ఇలా పట్రా. అవన్నీ మూటకట్టు అని ఆజ్ఞాపించాడు. ఆ అమ్మాయి ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకుని వాడు చెప్పినట్టే చేసింది. ఆ మూట ఒక భుజంమ్మీద, ఆ అమ్మాయిని ఒక భుజంమ్మీద ఎక్కించుకుని తన గుహకి తీసికెళ్ళిపోయాడు."

ఒక్క నిమిషం చెప్పడం ఆపింది అరుంధతి.

"అయ్యో పాపం" జాలిగా మొహం పెట్టాడు రవి.

"ఆ అమ్మాయి పాపం ఎంతోసేపు ఏడ్చి వుంటుంది కదమ్మా" మరింత జాలిగా అడిగింది రమ.

"ఔనమ్మా..ఎంతో ఏడ్చింది ఆ అమ్మాయి తనని వదిలిపెట్టెయ్యమని . అయినా సరే ఆ రాక్షసుడికి దయ కలగలేదు."

"రాక్షసులకి దయ వుండదు కదమ్మా?"

"వుండదురా. కొందరు మనుషులు కూడా ఏమాత్రం దయలేని వాళ్ళుంటారు. అటువంటి వాళ్ళని అందుకే రాక్షసులని తిడతారు."

రవి కనుబొమ్మలు ఒక్క-క్షణం ముడి పడ్డాయి.

ఏదో ఆలోచన వాడి బుఱ్ఱలో కదలాడింది.

మళ్లీ కథ చెప్పడం మొదలుపెట్టింది అరుంధతి.

"పాపం ఆ అమ్మాయి భయపడుతూ భయపడుతూనే ఆ రాక్షసుడికి వండిపెడుతూ వుండేది. ఎప్పుడో ఒకరోజు తనని చంపి తినేస్తాడని గుండెల్లో గుబులుగానే వుండే దామ్మాయికి. భగవంతుడిని మనసులో ప్రార్థించుకుంటూ రోజులు గడుపుతుండేది. ఒక రోజు రాక్షసుడు గుహకి వచ్చేసరికి ఆ అమ్మాయి ఏడుస్తూ కూర్చుని వుంది ఒక మూల. "నీ ఏడుపు చాలించు. ఇవాళ ఏవేం వండావు. నాకు త్వరగా వడ్డించు" అన్నాడా రాక్షసుడు.

అప్పుడామ్మాయి హడలిపోతూ లేచినిలబడి "పొద్దున్న నువ్వు బయటికి వెళ్ళేటప్పుడే చెప్పాను కదా సరుకులన్నీ అయిపోయాయని, వండడాని కేమీ లేవు, సరుకులు తీసుకొస్తే వండుతానని" అంది.

అంతే కోపంలో ఆ రాక్షసుడి కళ్ళు మరింత ఎఱ్ఱనయ్యాయి. మరింత భీకరంగా చూశాడు.

"ఏవిటే కూశావు? వండలేదా? నీకెంత ధైర్యం? సరుకుల్లేవు వండలేదని ధైర్యంగా జవాబు చెప్తున్నావే? నిన్ను కరకరా నమిలినా పాపంలేదు" అంటూ చావబాదాడు.

ఆ అమ్మాయి ఏడ్చింది మొత్తుకుంది. 'నా తప్పేముంది. నేనేం చెయ్యగలను. నువ్వు సరుకులు తీసుకొచ్చి ఇయ్యందే నేనెలా వండగలను' అంటూ కాళ్ళ మీద పడి కొట్టద్దని ప్రాధేయపడింది. రాక్షసుడికి కోపమే తప్ప పరిస్థితి కొంచెం కూడా అర్థంచేసుకునే జ్ఞానం లేదు ఆ కోపంలో ఆ అమ్మాయిని చిత్ర హింస పెట్టాడు.

ఇంతకంటే ఒక్క-సారే నా గొంతునులిమి చంపేస్తే నేను సంతోషిస్తాను అంటూ ఆ అమ్మాయి ఒకటే గోల.

"అమ్మా!"

రమ మధ్యలో అడ్డు తగిలింది.

"ఏవిటే రమా?"

"నాకు భయం వేస్తోందమ్మా ఇప్పుడింక చెప్పకమ్మా కథ "

"సరేనమ్మా చెప్పనులే ఇంక పడుకో చూశావా రవీ రాక్షసుడి కథచెప్ప మన్నావు నువ్వు. చెల్లాయి చూడు భయపడు తోంది పాపం!"

"నాకేం భయంలేదు అందుకని చెప్ప మన్నాను" నసిగాడు రవి.

"పోన్లెండి. నిద్రపొండి "

"మిగిలిన కథ రేపు నాకు చెప్తావా మరి?"

"అలాగే" హామీ ఇచ్చింది అరుంధతి.

మరి కాసేపట్లో పిల్లలిద్దరూ పక్క-కి తిరిగి కళ్ళు మూసుకున్నారు.

కిటికీలోంచి బయటకి చూస్తూ కూర్చుంది అరుంధతి. బయటంతా చీకటి వీధి దీపాలు వెలగడం మానేసి చాలా రోజులైంది. పట్టించుకునే నాధుడేడీ?


ఆ చీకటితో తన జీవితం పోల్చుకుంటూ భారంగా నిట్టూర్చింది.

ఎదురింటి ముందు కారు ఆగింది.

లోపల్నుంచి నౌకరు పరిగెత్తుకుంటూ వచ్చి గేటు తీశాడు.

కారు మెత్తగా జారుతూ లోపలికి దూసుకు పోయింది.

తొమ్మిదైంది అనుకుంటూ గోడనున్న గడియారం వంక చూసింది అరుంధతి.



సరిగ్గా ప్రతి రోజూ తొమ్మిదింటికల్లా వస్తారు ఎదురింటి ఆఫీసరుగారు క్లబ్బునించి. ఆయన క్లబ్బునించి ఇంటికి వచ్చాడంటే తొమ్మిదైందన్న మాటే సరిగ్గా. ఆయన్ని చూసి, తప్పు తిరుగుతున్న గడియారాల్ని సరిచేసుకోవచ్చు. వాళ్ళకి పిల్లల్లేరు పెద్ద ఇల్లు, కారు, ఇంటి చుట్టూ పూలతోట. ఏదోఒక లోటు వుండితీరాలన్నట్టు పిల్లల్నివ్వలేదు వాళ్ళకి దేవుడు.


ప్రతిరోజూ ఆఫీసునించి వచ్చాక ఒక అరగంటలో భార్యని తీసుకుని క్లబ్బుకెళ్ళిపోతాడాయన. భార్యనికూడా తీసికెళ్ళకపోతే అసలే పిల్లలు కూడా లేరు ఇంక ఆవిడకి పగలూ రాత్రీ ఒక్కత్తే కూచుని తోచక పిచ్చెక్కిపోదూ? అన్నీ వుండి పిల్లలు లేరన్న దిగుల్తో బాధపడే ఆ ఆఫీసరుగార్ని తల్చుకుంటుంటే అరుంధతికి, డబ్బులేక అధిక సంతానంతో ఎన్నో అవస్థలు పడ్డ తండ్రి గుర్తొచ్చాడు. భగవంతుడి సృష్టి ఎంత విచిత్రమైంది అనిపించింది.

గతం కళ్ళ ముందు కదలాడింది.

రాఘవయ్యగారికి ఆయనకి నలభైమూడో ఏట కడగొట్టుదానిగా, సరిసంఖ్య ఉంటే బావుంటుందంటూ అయిదుగురి అక్కల తర్వాత పుట్టింది అరుంధతి.

రాఘవయ్యగారూ, భార్య అనసూయమ్మ కూడా లోలోపల ఏడ్చుకుంటూనే పెంచుకొచ్చారు అరుంధతిని. అందుకే తల్లితండ్రుల్లో ఎవరిదగ్గిరా కూడా చనువులేదా పిల్లకి.

ఒక్కనాడూ ఒక్క కొత్త గౌనుకూడా




నోచుకోలేదు. ఔను మరి ముందు అయిదు గురక్కలున్నారాయె. వాళ్ళకి పొట్టి అయిపోయిన గౌన్లు, పరికిణీల్లోనే పెరిగి పెద్దదైంది. ఏడాది పిల్లగా ఉన్నప్పుడే పెద్దక్క పెళ్ళయి వెళ్ళిపోడంతో అసలు పెద్దక్క దగ్గర చనువన్న మాటే లేదు. తర్వాతి అక్కయ్యల దగ్గర కూడా భయమే. పెద్దదవుతున్నకొద్దీ పాత బట్టల్లో కూడా చెల్లెలు కుందనపు బొమ్మలా ఉండడం అక్కలందరికీ అసూయగానే వుండేది. అరుంధతికి కాస్త జ్ఞానం తెలిసేసరికి ముగ్గురక్కలకి పెళ్ళిళ్ళయి కాపరాలకి వెళ్ళారు. తర్వాత వరసగా ప్రతి ఏడూ కాన్పులకి వాళ్ళు రావటం పిల్లలు ఆ బాదరబందీలో తల్లి, తండ్రులిద్దరికీ కూడా అరుంధతిని గురించి పట్టించుకుందుకు ఓపిక, తీరుబడి కూడా వుండేవి కావు.

సంసారం గడవక, అప్పులు చెయ్యని నెల వుండేదికాదు రాఘవయ్యకి. పాత అప్పులు తీరకుండానే కొత్త అప్పులతో గుండెల్లో మంటలు మరింత రాజుకుంటూ వుండేవి.

అరుంధతి ఎప్పుడైనా ధైర్యంచేసి, ఆడుకునేందుకేదైనా బొమ్మ కొనిమ్మని అడిగితే "నోర్మూసుకోవే మొద్దా! నీ మొహానికదొకటే తక్కువైంది" అంటూ చీదరించుకునే తండ్రి అక్కయ్యలొచ్చినప్పుడల్లా వాళ్ళ పిల్లలకి అడక్కుండానే ఆటసామాను కొనివ్వడం ఎంతైనా ఆశ్చర్యం కలిగించేది అరుంధతికి. "ఇప్పుడెందుకండీ ఇవి కొన్నారూ?" అంటూ అల్లుడు, ఏదో మొహమాటానికి అనాలికదా అని అనగానే, ఆయన మొహం చాటంత అయ్యేది. "చిన్నప్పుడు ఆడుకోకపోతే పెద్దయ్యాక ఆడుకుంటారా?" అంటూ చిరిగిన కాలరు సవరించుకునేవాడు, అల్లుడి ఎదురుగా మనవలకి బొమ్మలు కొనిచ్చినందుకు. అప్పుచేసి కొన్నాడన్నది అది వేరే విషయం. ఇటువంటివన్నీ చిన్నతనంనించే బాగా ఆకళింపు చేసుకున్న అరుంధతికి తండ్రి అంటే చనువులేకపోడమే కాక, ఆయనమీద కోపాన్ని కూడా పెంచుకుంటూ వచ్చింది లోలోపల. ఎంత కోపం వచ్చినా, ఎంత ఏడుపొచ్చినా అన్నీ లోలోపల అణిచి పెట్టుకోడమే తప్ప పైకి ప్రదర్శిస్తే వీపు విమానం మోత మోగుతుందని తెల్సు. వెన్నెముక విరగ్గొట్టుకోడమెందుకని నోరెత్తేది కాదు.

అనారోగ్యంతో సంసారం ఈడ్చుకొస్తున్న అనసూయమ్మకు చెయ్యాసరాగా వుండేందుకు

తోధర్మప్రకారం అరుంధతి చదువాగిపోయింది. తనపైనున్న అక్కలిద్దరి పెళ్ళిళ్ళుకూడా అయిపోయాయి. తండ్రి రిటైరవడానికి మరి రెండేళ్ళు మాత్రం వుంది.

చదువాపేసిన అరుంధతి వరసగా నాలుగేళ్ళు ఇంటిపనుల్లో బాగా అనుభవం సంపాదించేసింది. మొదటి రెండేళ్లూ ఇంటి పనుల్లోనూ, ఆ తర్వాతి రెండేళ్ళూ, ఇంటిపనుల్తో పాటు పెళ్లిచూపులకి కూచోవడంలో కూడా బాగా అనుభవం వచ్చేసింది. పెళ్లిని గురించిన ఆలోచనలొక్కటే అరుంధతికి రిలీఫ్ నిచ్చేవి. తెల్లవారి లేచినది మొదలు తల్లిసేవ, తండ్రికి కావల్సినవి చూడటం, పనిచేసేదాన్ని పెట్టుకోకపోడంతో ఆ పన్లు, వంట వీటన్నిటితో అలసిన మనసు రాత్రిళ్ళు రెక్కలు కట్టుకుని విహరించేది పెళ్లి చేసుకుని తనా ఇంట్లోంచి వెళ్ళిపోతే తనకోసం అంతా సుఖమే ఎదురుచూస్తోందనుకునేది పంచ రంగుల కలల్తో పరవశమైపోయేది అందరూ తనవంక కన్నార్పకుండా చూస్తారని ఏనాడో కనిపెట్టింది. పద్దెనిమిదో ఏడు నడుస్తుండగా పక్క ఇంట్లోకి అద్దెకి వచ్చాడు ఆనందరావు. అడపా దడపా ఎవరూ చూడనప్పుడు తనని పలకరిస్తుంటే మొదట్లో సిగ్గుతోనూ, భయంతోనూ జవాబీయకపోయినా తర్వాత తర్వాత ధైర్యం చేసింది అరుంధతి. అతని అందం చూసి, దేవుడు తనకోసం పంపిన రాజకుమారుడితనే అనుకుంది. రాత్రి కళ్ళు మూసుకుంటే చాలు అతనే కళ్ళల్లో మెదిలి గిలిగింతలు, పులకింతలు కలిగేవి. కానీ ఒక్కటే లోటుగా అనిపించేది. అతను చేస్తున్నది చాలా చిన్న ఉద్యోగం కానీ అంతలోనే తనకి తనే నచ్చచెప్పుకునేది ఎల్లకాలం అటువంటి ఉద్యోగమే చేస్తాడా? అదృష్టం వరించి, తనని పెళ్లాడిన తర్వాత ముందుముందు పెద్ద ఉద్యోగస్తుడవకూడదనేముంది? ఈ ఆలోచనతో, అతన్ని తన ఊహల్లో తిరగనిచ్చేది మనస్ఫూర్తిగా. ఆ రోజుల్లోనే తల్లి కన్ను మూసింది.

కూతుళ్ళ పెళ్ళిళ్ళకి చేసిన అప్పులు తీర్చకుండానే, భార్య జబ్బుకోసం మళ్ళీ బోలెడు అప్పులు చేసిన రాఘవయ్యకి ఈ జన్మలో అరుంధతి పెళ్ళి చెయ్యలే ననిపించింది. అరుంధతి, ఆ పేద ఇంట్లో తప్ప బుట్టిన రాజకుమారిలా కనిపించేది ఆనందరావు కళ్ళకి.


ఒక శుభముహూర్తాన ఆనందరావు కోరిక

---

## (వి) చిత్ర విజ్ఞానం



ఎవరీ కొమ్ములు తిరిగిన మనిషి?
ఇతడు "అలెగ్జాండర్ ది గ్రేట్."
శక్తికి ప్రతి రూపమైన
"అమ్మాన్" అనబడే కొమ్ములు
అలెగ్జాండర్ ధరించాడు.
నాలుగవ శతాబ్దపు ఒక నాణెంపో
అలెగ్జాండర్ తల యీ విధంగా
చిత్రించ బడివుంది!




మీద అతనితో అతను తీసికెళ్ళిన ఊరు వెళ్ళిపోయింది అరుంధతి. తండ్రి ఉన్న పరిస్థితుల్ని బట్టి, తను చేస్తున్నపని సరియైనదే ననిపించింది. తండ్రితో చెప్తే ఈ పెళ్ళి జరగడానికి వీల్లేదంటాడు. కారణం తమ కులాలు వేరు. అసలు పెళ్ళన్నా చెయ్యకుండా కూచోపెడతాడు కాని ఇటువంటి పెళ్ళికి చచ్చినా ఒప్పుకోడు. ఇటు తండ్రీ ఒప్పుకోడు అటు ఆనందరావు తల్లిదండ్రులూ ఈ కులాంతరపు పెళ్ళికి ఒప్పుకోరని తెల్సింది. అతనే చెప్పాడు. ఇంక అటువంటప్పుడు ఎవరికీ చెప్పకుండా పెళ్ళి చేసుకోడం తప్ప మరో మార్గం లేదని ఆనందరావన్న మాటని వ్యతిరేకింప లేకపోయింది అరుంధతి.

తను తీసుకున్న నిర్ణయంవల్ల తండ్రికి తన బరువు తప్పించి నట్టవుతుందని తృప్తి పడింది. అతనితో వెళ్ళిపోయింది. లోకుల పరిభాషలో లేచిపోయింది.

కులంకాని పిల్లతో లేచిపోయినందుకు ఆనందరావుని బంధువులే కాకుండా కన్నతల్లి దండ్రులు కూడా వెలివేశారు.

మొదట్లో బాగానేవున్నా రానురాను భర్తలో మార్పు కనిపెట్టింది అరుంధతి.

ఇరుగు పొరుగులమాటలు, స్నేహితుల వేళాకోళాలు ఆనందరావు మనసు మీద గట్టి దెబ్బ తీశాయి.

కులంకాని పిల్లని చేసుకుని, కన్న తల్లి తండ్రులకి దూరమై ఊళ్ళో వాళ్ళచేత మాటలు పడుతూ తను పొందిన సుఖ మేమిటన్న ప్రశ్న అతన్ని రోజు రోజుకీ క్రుంగ దీయడం మొదలు పెట్టింది. దానికంటే మరో పెద్ద ప్రశ్న అనుమానంతో కూడిన ప్రశ్న అతని మెదడుని పురుగులా తొలవసాగింది.

ఇంత అందమైన అరుంధతి మీద డబ్బుకి కటకట లాడిపోయే ఇంట్లో పుట్టిన ఇంత అందమైన అరుంధతి మీద తన కన్ను పడకముందు మరెవరికన్నూ పడి ఉండకుండా ఉండి వుంటుందా? ధైర్యంగా, లోకాన్ని లెక్క చెయ్యకుండా తనతో ప్రేమాయణం సాగించినట్టే అదివరకు మరెంతమందితో సాగించిందో ఏమో? వాళ్ళెవరూ బుట్టలో పడకుండా జాగ్రత్తగా కథ నడిపించుకుని వెళ్ళిపోయి వుంటారు. తనుమాత్రం పడిపోయాడు

బుట్టలో ఈ అభిప్రాయం ఈ అనుమానం మెల్లి మెల్లిగా అతని మెదడుని పురుగులా తొలిచేస్తుంటే భార్యా, పిల్లలమీద విసుగులూ, చిరాకులూ, కోపాలూ ఎక్కువయ్యాయతనిలో. మనశ్శాంతి కరువైంది మధువుకి బానిసయ్యాడు. కొత్తలో స్నేహితుల బలవంతమ్మీద పుచ్చుకున్న పొరపాటు అలవాటుగా మారింది అలవాటు నిత్యావసరంగా మారడానికి కొట్టేకాలం పట్టలేదు.

సుబ్బలక్ష్మి వాళ్ళ ఊరే రావడంతో పుండు మీద కారం చల్లినట్లయి భార్య మీద మండి పడటం మరింత ఎక్కువైంది వంకలేనమ్మ డొంకట్టు కేడ్చిందన్నట్టు రాను రాను భార్యని ప్రతిరోజూ వొంగదీసి బాదడానికి ఏ కారణమూ అవసరం లేదన్నట్టు వుండేది అతని ప్రవర్తన. భార్య, పెదవి విప్పితే తప్పు విప్పకపోతే తప్పు చెప్పినపని చెప్పినట్టు చేసుకు పోయినా తప్పే చెయ్యక పోయినా తప్పే చంద్రంటే భయపడిపోతూ బిక్క మొగాలేసుకుని బిక్కు బిక్కు మంటూ పిల్లలు ఓమూల కూచున్నా తప్పే కూచోక పరుగులెడుతూ వాళ్ళదోవన వాళ్ళాడుకున్నా తప్పే

అరుంధతిని చేసుకోక పోతే సుబ్బలక్ష్మి తన భార్య అయివుండేదన్న ఆలోచన నిత్యం కురుపు సలిపినట్టు సలపడం మొదలైంది సుబ్బలక్ష్మి వాళ్ళ ఊరు బదిలీ మీద వచ్చినప్పటినించీ

మేనమామ కూతురు సుబ్బలక్ష్మిని తనకిచ్చి చెయ్యాలని అటు పెద్దవాళ్ళూ ఇటు పెద్దవాళ్ళూ అనుకున్నదే కానీ తను చేసిన పనేమిటి వెట్టి పనికాక? సుబ్బలక్ష్మికి అరుంధతి కున్నంత అందంలేక పోవచ్చు. కానీ అరుంధతికి లేని ఐశ్వర్యం సుబ్బలక్ష్మి వెనక వుంది మావయ్యకి ఒక్కతే కూతురు. సొంత ఇల్లు, ఆస్తి సుబ్బలక్ష్మికి కాక మరెవరిదవుతుంది?

కూతురి పెళ్ళి కట్నం, కానుకలతో, గొప్ప ఆర్భాటంగా, మరెంతో ఆడంబరంగా చేసిందే కాక రికమెండేషన్లమీద అల్లుడికి పెద్ద ఉద్యోగం కూడా వేయించాడు మావయ్య అన్న విషయం ఆనోటా ఆనోటా తన చెవిని పడి తను చేస్తున్న ఉద్యోగం తనకొచ్చే జీతం తననే ఎక్కిరిస్తున్నట్టుగా అనిపించసాగింది.

ముందు చూపన్నది కొంచెం కూడా లేకుండా మోజులో పడి తను అరుంధతిని లేవదీసుకొచ్చి రిజిష్టరు మ్యారేజి చేసుకోడం పెద్ద పొరపాటుగా భావించుకుని అనవసరమైన పశ్చాత్తాపంతో, అక్కర్లేని బాధతో కుమిలి పోవడం అతని అలవాటై పోయింది.

రోడ్డు మీద నడుస్తుంటే అందరూ తననే వేలెత్తి చూపిస్తున్నారేమో నన్న శంక పీడించేది.

రాత్రయితే పేకాటలోనూ, మత్తులోనూ మునిగి తేలడం తెల్లారితే పెరుగుతున్న అప్పులు తల్చుకుని బెదిరిపోవడం చివరికి అన్ని విసుగులూ చూపించుకోడానికి భార్య అనే మరబొమ్మ ఒకటి తేరగావుంది.

ఫలితం ప్రతిరోజూ అరుంధతి కడుపునిండా తిండిలేకపోయినా, కదుంకట్టె దెబ్బలు మాత్రం రంచనుగా తింటోంది. కాస్త జ్ఞానం తెల్సిన పిల్లాడు రవి, తల్లి తినే తిట్లు దెబ్బలు చూసి గిలగిల్లాడి పోయేవాడు.

వాడికి తండ్రిమీద కోపం ఇంతా, అంతా కాదు.

తల్లిమీద జాలి చెప్పనలవికాదు.

"అమ్మా,"

రవి పిలుపుకి ఉలిక్కిపడి ఆలోచనల్లోంచి తేరుకుంది అరుంధతి. తిరిగి చూసింది. రమ మంచి నిద్రలో వుంది. రవిమాత్రం తల్లివంకే చూస్తున్నాడు. కిటికీ దగ్గర్నించి లేచివచ్చి రవిదగ్గర కూర్చుంది.

"ఏం రవీ ఇంకా నిద్రపోలేదూ?"

గడియారం వంక చూసింది. పది దాటింది.

"ఉ ఊ. నిద్రరాల అమ్మా

మినీ కథ

# అందని సిగ

"హైలో!"

"హలో" నవ్వుతూ పలికింది సునీత.

సునీతని చూస్తే ఎవరికైనా హెలో అనా లన్పిస్తుంది.

మరి సుధీర్ కనిపించడంలో విశేషం విచిత్రం వింతల్నో.

"ఏంటిలా బయర్దేరారు?" అన్నాడు మాట కలుపుతూ.

"షాపింగ్ కని " అంది మర్యాదకి.

"ఐసీ ఐ గాట్ నో వర్క్ నౌ. హౌ ఎబౌట్ మేకింగ్ ఎ మూవ్ వాకింగ్ ఎవాక్" లీడ్ తీసుకుని ముందుకు నడిచాడు. వాకింగ్ ఎటాక్!

"బాగా చదువుతున్నారనుకుంటా!" మళ్ళీ తనే అడిగాడు.

"సో. సో."

షాప్‌లోకి నడిచాడు.

తను ఏవో ఫ్యాన్సీ సామాన్లు కొంటోంది.

సునీత సామాన్లవైపు సుదీర్ఘంగ చూస్తోంది.

సుధీర్ సునీత వైపు సుదీర్ఘంగ చూస్తు న్నాడు.

ఆమె దృక్కులు స్టెపిన్ స్టెపాట్!

అతడి చూపులు అప్ ఎండ్ డౌన్ ఆన్ ఎండ్ ఆన్!

బయటకు నడుస్తూంటే,

"ఇట్ సీమ్స్ యూ ఆర్ టూ ప్రెట్టీ టుడే."

"థాంక్స్."

"హవెబౌట్ హావింగే కప్ ఆఫ్ కాఫీ ఎండ్ ఎ సిప్ ఆఫ్ గాసిప్" ఏడింగ్ ఎస్ టు మైల్స్!

"నో థాంక్స్!"

"రియల్లీ యూ ఆర్ ఫెంటాస్టిక్ ఇన్ దిస్ శారీ!"

"థాంక్యూ థాంక్యూ! మీకేం పన్లేదా?"

"నో నో! ఒకె సీ యూ!"

"డామ్ డర్టీ డేమ్ నో. బిచ్! తనే అంద మైన దాన్ననుకుంటుంది. వ్వాట్ డస్ షి గాట్ ఎక్సెప్ట్ నథింగ్ నథింగ్ "

—మెడికో శ్యామ్

---

మరేమో నువ్విందాక చెప్పిన కథలో ఆ అమ్మాయి రాక్షసుడినించి తప్పించుకు పారి పోతుందా? లేకపోతే వాడి చేతుల్లో చచ్చి పోతుందా? " రేపటివరకూ తెల్సుకోకుండా ఆగలేని ఆతృత వాడిది.

తను చెప్పిన పిచ్చికథ వాడి మనసుని అంతగా ఆలోచనతో ఇబ్బంది పెట్టినందుక నొచ్చుకుంది అరుంధతి.

ఏదో ఒకటి ఇప్పుడు వాడికి జవాబు చెప్పాలి.

చచ్చిపోతుందని చెప్తే ఆ చిన్నారి మనసు విలవిల్లాడిపోతుందేమో? అదే ఆలోచిస్తూ . ఇంక నిద్రపోతాడో లేదో కూడా వెళ్లి పిల్లాడు.

తప్పించుకుని పారిపోయి సుఖంగా వుందంటే తృప్తిగా వుంటుంది వాడి మనసుకి.

అప్రయత్నంగా వెంటనే అనేసింది అరుంధతి "ఆ రాక్షసుడి గుహలోంచి తప్పించుకుని పారిపోయి సుఖంగా బ్రతుకు తుందామ్మాయి. నీ సందేహం తీరిందిగా. ఇంక పడుకో "

రవి కళ్ళల్లో మెరుపు అరుంధతి కళ్ళ పడలేదు ఆ చీకట్లో-అంతలో వీధి తలుపు చప్పుడైంది.

"అదుగో నాన్నగారు వచ్చేశారు " అంటూనే లేచి వెళ్లి తలుపు తీసింది.

తూలిపోతూ లోపల అడుగుపెట్టాడు ఆనందరావు.

భర్త ఎక్కడ కింద పడిపోతాడోనని చటుక్కున పట్టుకుంది. పుటుగుని విదిలించి కొట్టినట్టుగా ఆ చేతిని విదిలించాడు ఆనందరావు.

"ఎంతసేపు తలుపుకొట్టినా తియ్యవేం? ఏం రాచకార్యాలు వెలగబెడుతున్నావు?"

భర్త ఒక్కసారి తలుపు కొట్టగానే అతను తలుపు కొట్టే తీరు తెల్సు గనక భర్తే వచ్చాడని త్వరగా వెళ్ళి వెంటనే తలుపు తీసినాగానీ అతనలా అనడం బాధే అనిపించింది. చాలా నెమ్మదిగా, భయపడుతూనే సమాధానం చెప్పింది "వెంటనే తీశానండీ. ఆలస్యం చెయ్యలేదు."

"ఎదురు సమాధానం కూడానా?" క్షణం కూడా ఆలస్యం చెయ్యకుండా లాగి చెంపకాయ కొట్టాడు ఆనందరావు.

మంచంమీంచి లేచిపోయి తలుపు పక్కన నిలబడి గుండె లచేతుల్లో పెట్టుకుని చూస్తున్న రవి తన చెంప తడుముకున్నాడు. మరోసారి తండ్రి కుడిచేయి తల్లి వీపుని గట్టిగా గుద్దాడటంతో రవి కళ్ళు నీళ్ళ కడవలయ్యాయి.

భయంతోనూ, బెదురుతోనూ పైకి తన్నుకొస్తున్న ఏడుపుని మింగేస్తూ వెళ్ళి బల్లిలా మంచాన్ని అంటి పెట్టుకుపోయాడు.

* * *

మర్నాడు తండ్రి ఇంట్లోలేని సమయంలో తల్లిదగ్గిర కొచ్చి మెల్లిగా పిలిచాడు రవి. "అమ్మా!"

వాడి చేతుల్లో రెండు సంచులున్నాయి. ఒకదాన్లో వాడి పుస్తకాలు, రెండోదాన్లో చెల్లెలి పుస్తకాలూ వున్నాయి.

"ఏమిట్రా రవీ"

"పదమ్మా. వెళ్ళిపోదాం."

"ఎక్కడికిరా?" ఉప్పు తెచ్చి పెట్టుకుంటూ అడిగింది అరుంధతి.

"రాముడే తర్వాతి జన్మలో కృష్ణుడిగా పుట్టాడని నువ్వోసారి కథ చెప్పావు కదమ్మా!"

"ఔనూ"

"నాకు తెల్సిపోయిందమ్మా నువ్వు నిన్న కథ చెప్పావు చూడు రాక్షసుడి కథ"

"ఆ చెప్పానూ"

"ఆ రాక్షసుడే ఈ జన్మలో మన నాన్నగారిలా పుట్టాడమ్మా"

"రవీ!" అప్రయత్నంగా తన చేత్తో వాడి నోరు మూసింది అరుంధతి. ఆ చేతిని మెల్లిగా తీసేస్తూ తను చెప్పదల్చుకున్నది మళ్ళీ చెప్పాడు రవి. "ఔనమ్మా. అంతే అయ్యుంటుంది. నిన్నెప్పుడూ కొడతారుకదా మరి. సరుకులు అయిపోయాయని తెచ్చిపెట్టమని నువ్వెన్నిసార్లు చెప్పినాకూడా తేకుండానే తిరిగొచ్చి, అన్నంలోకి ఇది చెయ్యలేదే అది చెయ్యలేదే అంటూ కొడుతుంటారు కదమ్మా నిన్ను? ఆ కథలో అమ్మాయి రాక్షసుడినుంచి తప్పించుకుని పారిపోయిందని చెప్పావుగా! అలాగే మనం ఈ ఇంట్లోంచి పారిపోదాం అమ్మా! ఇదిగో నా పుస్తకాలు, చెల్లాయి పుస్తకాలు పట్టుకొస్తున్నాను. తొందరగా నాన్నగారొచ్చే లోపల వెళ్ళిపోదాం పద ఇంకో చోటికెక్కడికైనా. నేను తొందర తొందరగా అన్ని క్లాసులూ ప్యాసయిపోయి, పెద్దయిపోయి, పెద్ద ఉద్యోగంలో చేరి నిన్నూ, చెల్లాయినీ చూసుకుంటాను చక్కగా. పదమ్మా. ఈ ఇంట్లో వుండద్దు. నాన్నగారు నిన్ను రోజూ కొడుతుంటే నా కేడుపొస్తోంది"

"బాబూ! రవీ!" కొడుకుని దగ్గరికి తీసుకుంది అరుంధతి. కన్నీరు కార్చడం తప్ప వాడికేమీ సమాధానం ఇవ్వలేకపోయింది. ఆ కన్నీటి తెరల్లో కాంతికిరణంలా రవి మెరిశాడు.

రవికి మాత్రం తల్లి కన్నీటి వెనక 'నాన్న' రూపంలో వున్న ఒక పెద్ద రాక్షసుడు కనిపించాడు. □